keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం 12, అక్టోబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





# అమల్లోకి నిబంధనలు

ఖమ్మం, అక్టోబర్ 11:కెరటం న్యూస్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 9న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 5 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు




## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్

# అధికారుల పాత్ర కీలకం

ఖమ్మం, అక్టోబర్ 11: కెరటం న్యూస్

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. శిక్షణా సామాగ్రి, చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్ , హ్యాండ్ బుక్ లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఇదివరకే విడి విడిగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు, బుధవారం సంయుక్తంగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చాయని ఆయన అన్నారు. పబ్లిక్ స్థలాల్లో ప్రచార సంబంధ హోర్డింగులు, పోస్టర్లు తదితరాల తొలగింపు చేసినట్లు, ఎక్కడైనా ఇంకా దృష్టిలోకి వస్తే, వెంటనే తొలగించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు క్రియాశీలం అయ్యాయన్నారు. చెక్ పోస్టులు పెట్టడం జరిగిందన్నారు. ఓటరును ప్రభావితం చేసే నగదు, ఆభరణాలు, మద్యం, వస్తువుల నియంత్రణకై పటిష్ట చర్యలు



తీసుకోవాలని అన్నారు. వారంలోగా మరణించిన, షిఫ్ట్ అయిన, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారుచేసి పీవో కి ఇవ్వాలన్నారు. వల్నరబులిటి మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. జాయింట్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఓటింగ్ కు భయపడుతున్నవారిని, అభద్రతాభావాన్ని తొలగించి, నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని, ఓటరును భయపెట్టే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కల్గివుండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి



# నల్లమల్ల పూర్ణచంద్రరావు (జోషి ) సతీమణి మృతి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శ

వనం నాగయ్య, కెరటం న్యూస్

నగర ప్రముఖుడు, వామపక్ష సానుభూతిపరుడు నల్లమల్ల పూర్ణచంద్రరావు సతీమణి లలిత ఆమె నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి సీపీఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఘనంగా నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ , డి తిరుపతి రావు కూడా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సీపీఎం పార్టీ కార్యక్రమాలకు లలిత ఎప్పుడూ సహకారం అందించేవారు అని తెలిపారు. లలిత భర్త పూర్ణచంద్రరావు నిరంతరం తమ వ్యాపారాలు చూసుకుంటూనే వామపక్ష ఉద్యమాలకు నిరంతరం సూచనలు ఇస్తున్నారు అని తెలిపారు. లలిత కుటుంబ సభ్యులు కూడా అనేక ప్రజా సంఘాల్లో పని చేశారని, వారు ప్రజా ఉద్యమాలకు అండగా వున్నారని తెలిపారు.

# ఘనంగా నాగటి నారాయణ ప్రధమ వర్ధంతి సభ

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ నాగటి నారాయణ ప్రధమ వర్ధంతి సభ మంగళవారం రాత్రి టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు జీవీ. నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సభకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా.దుర్గాభవాని, సీనియర్ నాయకులు జియవుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహబూబ్ అలీ, నరసింహారావు, రాజశేఖర్, వీరబాబు,



మాధవరావు ఆనందాచారి, రాందాస్, కళ్యాణం. నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు, వెంకన్న, రాంబాబు, రంజాన్, సురేష్ ,గీత , నారాయణ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చనిపోయినా.. ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

## కార్యకర్తల ధైర్యం రాంరెడ్డి వెంకట్ రెడ్డి

## మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కాంగ్రెస్ లోనే

## ఆత్మీయ సమ్మేళనంలో రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి

## వివిసి ట్రస్ట్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఏసీ, వెంటిలేటర్‌లతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్

# అంబులెన్స్ అందజేత

వనం నాగయ్య, కెరటం న్యూస్

వివిసి ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఉచితంగా అందజేసిన అన్ని సదుపాయాలు ఉన్న అంబులెన్స్ ను బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు కు అప్పగించారు. ఈ సందర్భంగా వివిసి ట్రస్ట్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఏసీ, వెంటిలేటర్ లతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అందజేశారు. వివిసి ట్రస్ట్ ద్వారా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఉచితంగా అందజేసిన అన్ని సదుపాయాలు ఉన్న అంబులెన్స్ ను బుధవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు కు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ ఏసీ, వెంటిలేటర్ లతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిసి ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ గౌతం మాట్లాడుతూ ఏసీ, వెంటిలేటర్ లతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా





వివిసి ట్రస్ట్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





పోడియం కన్నయ్య, గుండి వెంకటేష్‌కు నివాళులర్పించిన

## డాక్టర్ తెల్లం వెంకట్రావ్

కెరటం న్యూస్ అక్టోబర్ 11 దుమ్ముగూడెం :

వివిధ కారణాలతో మరణించిన దుమ్ముగూడెం మండలానికి చెందిన పోడియం కన్నయ్య గుండి వెంకటేష్ ల మృతదేహాలకు భద్రాచలం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం నివాళులర్పించారు మండల పరిధి వైట్ నాగారం గ్రామానికి చెందిన పోడియం కన్నయ్య (90) అనారోగ్యంతో మృతి చెందగా డాక్టర్ తెల్లం వెంకట్రావు మృతుని స్వగ్రామం వైట్ నాగారం వెళ్లి కన్నయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు గుండి వారి గుంపులో పాముకాటుతో మృతి చెందిన గుండి వెంకటేష్ మృతదేహానికి ఆయన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందిన పాయం వీరయ్య కుటుంబం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మన ధైర్యాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్రావు వెంట బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నే సత్యనారాయణ మూర్తి ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు ఎండి పాషా బొల్లి వెంకట్రావు శేఖర్ ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు

## పై లేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణి

కెరటం న్యూస్ అక్టోబర్ 11 దుమ్ముగూడెం :



దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోగల బైరాగులపాడు గ్రామంలో పైలేరియా వ్యాది .గ్రస్తులకు డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఫైలేరియా కిట్లను పంపిణీ చేసారు ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ ఫైలేరియా వ్యాది.గ్రస్తులకు ఉచితంగా అందజేసిన ఫైలేరియా కిట్లను వాడుకునే విధానం గురించి పైలేరియా వివరించారు. కార్యక్రమంలో సబ్ యూ నిట్ ఆఫీసర్ హనుమంతు హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య ఉన్నారు



బాల్య వివాహాల నిషేధిత చట్టంపై

## బాలికలకు అవగాహన సదస్సు

కెరటం న్యూస్ అక్టోబర్ 11 దుమ్ముగూడెం

స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైకోర్టు హైకోర్టు హైదరబాద్ ఆదేశాలు మేరకు భద్రాచలం జడ్జి వెంకటేశ్వర్లు చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా కాంపె యన్ వారి ఆదేశాలు తో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలికల దినోత్సవము సందర్భముగా బుధవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం కె రెగుబల్లి ఆశ్రమ బాలికల ఉన్నత పాటశాల లో దుమ్ముగూడెం జూనియర్ కాలేజి విద్యార్డునుల్కు అవగాహన సదస్సు నిర్వహించిరు ఈ కార్య క్రమం లో దుమ్ముగూడెం మండలం పారా లీగల్ వాలెంటీర్ పిలక వెంకట రమణ రెడ్డి.మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలు నష్టాలు గురించి వివరించారు 2006 సం లో బాల్య వివాహాలు నిషేధ చట్టం అమలులోకి వచ్చినదని 18 సం లు నిండిన అమ్మాయా 21 సం నిండిన వారు మాత్రమే వివాహం చేసుకోవాలని అన్నారు ప్రతి అమ్మాయి పట్టుదల దైర్యం చదువులు కలిగిన వ్యక్తులు గా ఉన్నత ఆశయాలను సాధించాలని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కె రెగుబల్లి ప్రదానోపాధ్యయురాలు దనసరి నాగమణి ఉపాద్యాయులు దుమ్ముగూడెం జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు లెక్చరర్ స్ పార లీగల్ వాలెంటర్స్ పిలకా వెంకట రమణరెడ్డి జి రమేష్ పాల్గొన్నారు

## జాతీయ ఉపకార వేతనాలకు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపిక

కెరటం న్యూస్ అక్టోబర్ 11 దుమ్ముగూడెం :

గత విద్యా సంవత్సరం 2023 మార్చి లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు దుమ్ముగూడెం జూనియర్ కళాశాలకు చెందిన కొండా సాయి తేజ ఎంపీసీ లో 990 / 1000, పిలక సాయి అలేఖ్య ఎంపీసీ 982/1000, పాయం పూజ ఎంపీసీ 978 /1000 , కల్లూరి అంజలి బై పిసి 975 /1000 , ఎస్ కె షబాన ఎంపీసీ 965 / 1000 , ఎం యువ శ్రీ కృష్ణ సాయి ఎంపీసీ 986 /1000 , మద్రి రోహన్ బై పి సి 968 1000 లు కేంద్ర విద్యా శాఖ సంవత్సరం అందించే జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు వీరి ఎంపికపై కళాశాల ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు సిబ్బంది వర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

# ఉపాధి హామీ పథకానికి సమగ్ర చట్టం చేయాలి

### ప్రధాని మోడీ పాలనలో నిధుల కటాయింపులో కోతలు

### - పొన్నం వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

ఖమ్మం, అక్టోబర్ 11, కెరటం న్యూస్



వ్యవసాయ కార్మికుల పోరాట ఫలితంగా వామపక్షాల కృషితో 2005వ సంవత్సరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రారంభించారు. ఆనాటి యూపీఏ వంద రోజులు పని రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలను దేశవ్యాప్తంగా కేటాయించారు. కానీ నేడు బిజెపి పాలనలోన మోడీ ప్రధానమంత్రి ప్రభుత్వం రోజురోజుకు ఈ పథకాన్ని నీరుగారుస్తూ బడ్జెట్ తగ్గిస్తూ వస్తున్నది. నేడు కేవలం 63 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులు తగ్గిపోయి కూలీల జీవన, ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి ఉపాధి కోల్పోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు అన్నారు. ఈరోజు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారి అరుణకు ఉపాధి హామీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, సంవత్సరానికి రెండు వందల రోజులు పనులు కల్పించాలని, రోజుకు 600 చొప్పున కూలి వేతనం ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,60,000 కోట్లను కేటాయించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన గృహలక్ష్మి పథకం సమగ్రవంతంగా అమలు చేయాలని, అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇవ్వాలని, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కూలి బంధు, కూలి బీమా పథకాలు అమలు చేయాలని, వేసే కూలీలందరికీ సమగ్ర కూలి చట్టం, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ. రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చనిపోయినా.. ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

**కార్యకర్తల ధైర్యం రాంరెడ్డి వెంకట్ రెడ్డి**

**మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కాంగ్రెస్ లోనే**

**ఆత్మీయ సమ్మేళనంలో రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి**



వనం నాగయ్య, కెరటం న్యూస్

చనిపోయిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి రాంరెడ్డి వెంకట్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి అన్నారు . బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టి. సి .వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు అభిమానుల ఆత్మీయ సమ్మేళనం బైరు హరినాథ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు . తొలుత అక్కడ ఏర్పాటుచేసిన చిత్రపటానికి పెద్ద ఎత్తున హాజరైన అభిమానులు, నాయకులు పూలు వేసి ఘన నివాళులర్పించారు . అదేవిధంగా రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో చరణ్ రెడ్డి మాట్లాడుతూ... కుటుంబ సభ్యులకు కష్టం వచ్చినా ఆగుతారేమోగాని కార్యకర్తకు కష్టం వస్తే అర సెకను కూడా ఆలస్యం చేసేవారు కాదన్నారు . శత్రువు సైతం సాయం కోసం వస్తే కాదు అనకుండా తోడ్పాటుగా నిలిచిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధిలో వెంకన్న పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు . లంబాడి సోదరీ , సోదరీమణులు వెంకన్న అంటూ ఆప్యాయంగా పిలుచుకునే వారని ఆయన కూడా అదే ఆప్యాయత అనురాగాలను పంచేవారని గుర్తు చేసుకున్నారు. వెంకట్ రెడ్డి అంటే వ్యక్తి కాదు ఓ శక్తి ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో తన స్థానం పదిలమ న్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసిన నాడే మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు . మా పుట్టుక కాంగ్రెస్ మా చావు కూడా కాంగ్రెస్ తోనే ఉంటుందని స్పష్టం చేశారు . అనంతరం అభిమానులు నాయకులు మాట్లాడుతూ రాంరెడ్డి వెంకట్ రెడ్డి తో ఉన్న అనుబంధం , ప్రజల పట్ల ఆయన చూపే నిబద్ధత , గ్రామాల అభివృద్ధికై చేసిన కృషిని యాది చేసుకున్నారు . పాలేరు నియోజకవర్గం నుంచి సుమారు 4వేల మంది అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్ , వెంకట్ రెడ్డి అభిమాని నంద్యాల రవీందర్ రెడ్డి , జడ్పీటిసి బెల్లం శ్రీను , మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పంది రి పద్మావతి , సర్పంచులు ఎరసాని శివారెడ్డి , ముత్యం చిన్న కృష్ణారావు, గోనే భుజంగ రెడ్డి , మౌనిక , రాజు , గుగులోత్ మోహన్ , లోడిగా వెంకటరమణ , ధరావత్ వెంకట్ , ఉపేందర్ , ఖాదర్ బాబు , ఎంపిటిసి లింగయ్య, పాలేరు నాయ కులు మట్ట గురవయ్య , మద్ది వీరారెడ్డి, బోడ వెంకన్న , కందకూరి వెంకటనారాయణ , కొర్ని సీతారాములు , బానోతు కిషోర్ నాయక్ , భూక్య సురేష్ నాయక్ , హరి నాయక్ , ఆరంపుల రామ య్య , బోయిన వేణు , పాపా నాయక్ ,పాలేరు యువజన కాంగ్రెస్ నాయకుడు దారావత్ నరేష్ నాయక్ , బసు నాయక్ , మంచా నాయక్ , కరీం , శ్రీశైలం , చింతలపాటి రాజశేఖర్ , భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన ఉపాధ్యాయులను విడుదల చేయాలి

**టిఎస్ యుటిఎఫ్ డిమాండ్**

ఖమ్మం ఎడ్యుకేషన్ కెరటం న్యూస్

బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు అర్థాంతరంగా నిలిచిపోయిన సందర్భంలో కనీసం బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లనైనా వెంటనే విడుదల చేయాలని, అవసరమైనచోట ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలు, కొందరి వ్యక్తిగత స్వార్థం కారణంగా బదిలీలు, పదోన్నతులు నిలిచిపోయి విద్యారంగంలో సంక్షోభం ఏర్పడిందన్నారు. విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే చొరవతీసుకుని సంక్షోభం పరిష్కారానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. డీఈఓ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో వీరితోపాటు బుర్రి. వెంకన్న, షేక్. రంజాన్, వల్లంకొండ.రాంబాబు తదితరులున్నారు.



## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. యువతతో బూత్ స్థాయి అవేర్ నెస్ బృందాలు ఏర్పాటుచేయాలని, ప్రతి సెక్టార్ పరిధిలో కనీసం 200 మందికి సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించి, యాప్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో లో టర్న్ ఔట్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు స్వీప్ కార్యక్రమాల ద్వారా చైతన్యం తెచ్చి, ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. క్రొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుయినచోట, పోలింగ్ కేంద్రాలు షిఫ్ట్ అయిన చోట ఓటర్లకు ఇట్టి విషయం తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. క్రొత్త ఓటర్లు ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా, బిఎల్ఓల ద్వారా ఓటు వివరాలు తెలుసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ ల నియామకం పోలింగ్ కు 5 రోజుల ముందు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్ ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, రిటర్నింగ్ అధికారులు, ఏసిపిలు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమల్లోకి నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ఆయన అన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి, జిల్లా ట్రెజరీ అధికారుల వద్ద జమచేస్తారని ఆయన తెలిపారు. సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ఆధారాలుగా, నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయం నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం, సేవల నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి నూతన కలెక్టరేట్ మొదటి అంతస్థులోని జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి ఏ. విజయ కుమారిని కాంటాక్ట్ నెం. 9492104983 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ కార్మికుల కు ఉపాధి కూలి పై సమగ్ర చట్టం చేయాలి



**- రఘునాథపురం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత**

రఘునాథపాలెం, కెరటం న్యూస్

కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి సమగ్రమైన చట్టం చేస్తూ సంవత్సరానికి ?200 రోజులు పని కల్పిస్తూ రోజుకు రూ.600 చొప్పున ప్రతి కూలి వేతనం ఇవ్వాలని కేంద్ర బడ్జెట్లో సంవత్సరానికి 2 లక్షల 60 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని వ్యవసాయ కూలీలకు కూలి బంధు మరియు కూలి బీమా పథకాలు అమలు చేయాలని వాళ్ల జీవన విధానం అభివృద్ధి అయ్యేవిధంగా ఆర్థిక తోడ్పాటు అందించాలని వ్యవసాయ కూలీల పిల్లలకు విద్యా వైద్య రంగాలు తోడ్పాటు అందించాలని పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ పనులు కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సమగ్రంగా అమలు చేయాలని అర్హత కలిగిన వాళ్ళందరికీ గృహలక్ష్మి పథకము. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అందించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కమిటీ. మరియు రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు రఘునాథపాలెం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ మురళీకృష్ణ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డిఙ్ ఎస్.కె ఇమామ్, కూచిపూడి నరేష్, అబ్దుల్ వినతి పత్రం అందజేశారు.




వనం నాగయ్య, కెరటం న్యూస్

**బీపీ, షుగర్, కొలెస్ట్రరాల్,** తలనొప్పి, పక్షవాతం, సృహకోల్పోవడం, కాళ్లుచేతులు తిమ్మిర్లు, మెదడువాపు, మెడ, నడుము నొప్పి ఇలా అన్ని రకాల న్యూరో వైద్య సేవల్లో అధునాతన వైద్యం అందించడంలో ఖమ్మంలో 12ఏండ్లుగా వైద్య సేవలందిస్తున్న లోటస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తన కంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. పుష్కరకాలం నుండి వేలాది మందికి అనేక రకాల వైద్య సేవలు అందిస్తూ ఖమ్మంతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు వరప్రదాయనిగా విరాజిల్లుతోంది. ప్రముఖ న్యూరో ఫిజీషియన్, ఎంబీబీఎస్, ఎండీ, డీఎం, డీఎన్‌బీ(న్యూరో గోల్డ్ మెడలిస్ట్)గా ప్రత్యేక గుర్తింపు పొందిన డా. జడల రణధీర్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల రోగులకు అరుదైన వద్యసేవలు అందిస్తూ అన్ని రకాల న్యూరో విభాగంలో అగ్రశ్రేణి హాస్పిటల్ 'లోటస్' గుర్తింపు పొందింది.



## న్యూరో విభాగంలో అత్యుత్తమ వైద్యసేవలు

# లోటస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

## న్యూరో ఫిజీషియన్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ రణధీర్ సారథ్యంలో అధునాతన వైద్యసేవలు

### ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల రోగులకు అందుబాటులో మెరుగైన వైద్యం..

### అన్ని రకాల న్యూరో, ఇతర విభాగంలో అగ్రశ్రేణి హాస్పిటల్ 'లోటస్'

**పుష్కరకాలం నుంచి అలుపెరగని వైద్య సేవలు..**

ఖమ్మంలోని బాలాజీ నగర్‌లో క్యూర్ హాస్పిటల్ సమీపంలో సరిగ్గా 12ఏండ్ల కిందట తన వైద్య సేవలను ప్రారంభించుకున్న లోటస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అ తర్వాత అతి కొద్ది కాలంలోనే తిరుగులేని వైద్య సేవలు అందిస్తూ ఖమ్మంలోని ప్రధాన హాస్పిటల్స్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ తన పేరును సార్థకం చేసుకుంటోంది. ఖమ్మంతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు చెందిన వారు సైతం తమ వ్యాధులు తగ్గేందుకు లోటస్ హాస్పిటల్‌ను సంప్రదిస్తున్నారు.

**అన్ని రకాల న్యూరో విభాగంలో అగ్రశ్రేణి హాస్పిటల్ 'లోటస్'..**

లోటస్ హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరో ఫిజీషియన్, ఎంబీబీఎస్, ఎండీ, డీఎన్‌బీ న్యూరో గోల్డ్ మెడలిస్ట్‌గా జిల్లాకు సుపరిచితమైన డా.జడల రణధీర్ వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా న్యూరో విభాగానికి సంబంధించి అన్ని రకాల వైద్య సేవలు బీపీ, తలనొప్పి, ఫిట్స్, షుగర్, పక్షవాతం, మెడ, నడుమునొప్పి, మూతి లాగడం, మూర్ఛవ్యాధి, దృష్టిలోపం, మూతి వంకర, మతిమరుపు, మెదడులో గడ్డలు, చేతులు, కాళ్లు వనకడం తదితర వ్యాధులకు ఆధునిక వైద్యం అందిస్తున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన వైద్యునిగా డా.రణధీర్ తన ప్రతిభతో రోగులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నారు.

## లోటస్ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్యసేవలు: డా.రణధీర్

**ఖమ్మంలోని బాలాజీ** నగర్‌లోని లోటస్ హాస్పిటల్‌లో న్యూరో ఫిజీషియన్‌తో పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనీ, తక్కువ ధరకే అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాము. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. నిపుణులైన వైద్య బృందంతో లోటస్ హాస్పిటల్‌లో నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్నారు. ఐసీయూ, జనరల్ వార్డులు, 24గంటల పార్మసీ, అధునాతన ఆపరేషన్ థియేటర్, అంబులెన్స్, హై అడ్వాన్స్‌డ్ వైద్య విభాగంతో లోటస్ హాస్పిటల్ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తోంది.








# ప్రశాంతి హాస్పిటల్‌లో లివర్ గ్యాస్ట్రో వైద్య సేవలు

- డా.బి.గౌతమ్ వినయ్ ఆధ్వర్యంలో అధునాతన అత్యుత్తమ వైద్యం
- ఢిల్లీ ఎయిమ్స్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన వైద్యుడు..
- డా. భరత్ బాబు సారధ్యంలో ప్రశాంతి హాస్పిటల్ జైత్రయాత్ర..



వనం నాగయ్య, కెరటం న్యూస్

**ఎమర్జెన్సీ, మల్టీ** స్పెషాలిటీ, క్రిటికల్ కేర్, జనరల్, ల్యాపరోస్కోపిక్ సర్జరీ, డయాలసిస్ వైద్య సేవల్లో అగ్రగామిగా దూసుకెళుతున్న ఖమ్మంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురు రోడ్‌లోని ప్రశాంతి హాస్పిటల్ తాజాగా లివర్ గ్యాస్ట్రో వైద్య సేవలు అందిస్తోంది. ఢిల్లీ ఎయిమ్స్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రముఖ గ్యాస్ట్రో లివర్ వైద్య నిపుణులు డా. బి.గౌతమ్ వినయ్ ఇప్పుడు ప్రశాంతి హాస్పిటల్‌లో వైద్య సేవలు అందిస్తున్నారు. 24గంటల పాటు ప్రశాంతి హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటూ లివర్, జీర్ణకోశ వ్యాధులకు చక్కని పరిష్కారం చూపుతున్నారు. వేలాది మంది నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించడంలో తనకంటూ ప్రత్యేక స్థానం కలిగిన ప్రశాంతి హాస్పిటల్‌లో గ్యాస్ట్రో లివర్ వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో రోగులకు మరింత సేవలు అందుబాటులోకి వచ్చినట్టయింది.

## డా.బి.గౌతమ్ వినయ్‌కు వైద్య విద్యలో ర్యాంకుల పంట..

ప్రస్తుతం ప్రశాంతి హాస్పిటల్‌లో గ్యాస్ట్రో, లీవర్ వైద్య సేవలు అందిస్తున్న డా.బి.గౌతమ్ వినయ్ చిరుప్రాయం నుండే చదువుల్లో టాపర్‌గా నిలిచారు. ఆయన తండ్రి బంగారయ్య కూడా వైద్యుడే కావడం విశేషం. ప్రాథమిక విద్య విజయ నగరంలోని కోరుకొండ సైనిక స్కూల్‌లో పూర్తి చేసుకున్నారు. ప్రాథమిక విద్యనుండే సీబీఎస్ఈ సిలబస్‌తో చదువు ప్రారంభించిన గౌతమ్ వినయ్ ఆ తరువాత ఉన్నత విద్య చదువుతుండగానే ఎయిర్ ఫోర్స్‌లో అవకాశం వచ్చినా వైద్య వృత్తిపై ఉన్న మమకారంతో డాక్టర్ చదువుకోసం సిద్ధ పడ్డారు. అనుకున్న లక్ష్యం సాధించేందుకు గాను కష్టపడి వైద్య వృత్తిని అత్యుత్తమ మార్కులతో, ర్యాంకులతో పూర్తిచేసుకున్నారు. తొలుత 2013 లో రంగరాయ మెడికల్ కాలేజీ కాకినాడలో ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్నారు. 2014లో పీజీఐ ఛండీగడ్‌లో జనరల్ మెడిసిన్ పూర్తిచేశారు. 2015 నుండి 2017వరకూ జనరల్ మెడిసిన్ చదివారు. అనంతరం ఆరు నెలలపాటు ప్రాక్టీస్ పెట్టారు. ఆ తరువాత ప్రతిష్టాత్మకంగా ఆలిండియా మెడికల్ సైన్సెస్‌కు జరిగిన పోటీ పరీక్షలో ఏకంగా మూడో ర్యాంకు సాధించారు. అదే సమయంలో జిప్‌మర్ పాండిచ్చేరి(తమిళనాడు) తాను రాసిన పోటీ పరిక్షలో అత్యుత్తమంగా రెండో ర్యాంకు సాధించారు. ఈ క్రమంలో ఢిల్లీ ఎయిమ్స్ లో గ్యాస్ట్రో విభాగంలో ప్రవేశించి 2019నుండి 2021వరకూ పూర్తిచేశారు. అనంతరం 2022 మార్చి నుండి 2022 డిసెంబర్ వరకూ ఎయి మ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. తరు వాత పీజీఐ చండీగడ్‌లో 2023 జనవరి నుండి జూన్ వరకూ తన వైద్య సేవలు అందించారు. అనంతరం 2023 ఆగస్టు నుండి ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్‌లో గ్యాస్ట్రో, లివర్ వైద్య విభాగంలో సేవలు అందిస్తున్నారు. కాగా డా.గౌతమ్ వినయ్ సోదరుడు బి.క్రాంతి న్యాయవాద వృత్తితో పాటు బ్యాంకింగ్ రంగంలో ఏజీఎం స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన సోదరి సంధ్య కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను పూర్తిచేశారు.

## డా.భరత్ బాబు సారధ్యంలో ప్రశాంతి హాస్పిటల్ ప్రభంజనం..

ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో డా.భరత్ బాబు సారధ్యంలో ప్రశాంతి హాస్పిటల్ తిరుగులేని జైత్రయాత్రను కొనసాగిస్తోంది. వేలాది మందికి వైద్య సేవలు అందిస్తూ తక్కువ ధరకే ఆధునిక వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం గ్యాస్ట్రో, లివర్ సమస్యలకు కూడా వైద్య సేవలు అందిస్తున్నారు. అందుకు గాను డా.బి. గౌతమ్ వినయ్ 24గంటలూ రోగులకు అందుబాటులో ఉంటున్నారు. ప్రధానంగా కడుపులో నొప్పి, మంట, అల్సర్, పచ్చ కామెర్లు, ఉబ్బు కామెర్లు, లివర్ సిర్రోసిస్, పిత్తాశయంలో రాళ్లు, మలబద్దకం, జీర్ణాశయ క్యాన్సర్లు, రక్తపు వాంతులు, విరోచనాలు, హైపటిటీస్(ఏబీసీఈ) ఫాంకియాట్రిక్ వ్యాధులు, తదితర అన్ని రకాల జీర్ణకోశ వ్యాధులకు డా.గౌతమ్ వినయ్ తన వైద్య సేవలు అందిస్తున్నారు.

